క్లుప్తంగా

చెత్త బుట్టల పంపిణీ



చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలోని నాల్గవ వార్డులో మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ సోమవారం చెత్త బుట్టలను పంపిణీ చేశారు. పట్టణం పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు మున్సిపాలిటీ సిబ్బందితో సహకరించాలని ఆయన సూచించారు. కౌన్సిలర్లు యాదగిరి, బుచ్చేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలి

తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ప్రజలను కోరారు. చెత్తవేరు ఇవ్వాలని సోమవారం పలు వార్డుల్లో పర్యటించి ప్రజలను మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళాసారధి సమాచార శాఖకు చెందిన బృందం సభ్యులు పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసేందుకు తమ వంతు కృషి చేశారు.

వైభవంగా పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం



ఆలయానికి వస్తున్న ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి

మెదక్ రూరల్: హవేలిఘనాపూర్ మండలంలోని సర్దన గ్రామంలోని పెద్దమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవాల్లో సోమవారం ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్సీని సన్మానించారు. కార్యక్రమంలో సర్దన సేవ సమితి గౌరవ అధ్యక్షుడు బాల్‌కిషన్‌రావు, పుట్టి వీరేశం, గ్రామ ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు ప్రమోద్, ఆలయ కమిటీ పెద్దలు సర్పంచులు, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని చల్మెడ గ్రామంలో బీరప్ప కామారతి కల్యాణ మహోత్సవానికి మైనంపల్లి రోహిత్‌రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి హాజరై బీరప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయ్ కుమార్, ఉపసర్పంచ్ రమేశ్, బీఆర్ఎస్ నాయకులు, గొల్ల కురుమలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ దినోత్సవాలు

శివ్వంపేట(నర్సాపూర్): జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాలు సోమవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హరికృష్ణ, పంచాయతీరాజ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. పంచాయతీ రాజ్ శాఖ బలోపేతంగా ఉండడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.

పులిహోరా, పండ్లు పంపిణీ

రామాయంపేట(మెదక్): సత్యసాయి ఆరాధనోత్సవంలో భాగంగా సత్యసాయి సేవాసమితి సభ్యులు సోమవారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు, బస్టాండ్‌లో వందలాది మందికి పండ్లు, బ్రెడ్లు, పులిహోరా పంపిణీ చేశారు. సేవాసమితి జిల్లా కన్వీనర్ శంకరయ్య ఆధ్వర్యంలో సత్యసాయి ఆలయంలో అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు పైడి చంద్రమౌళి, భానుశేఖర్, యాదగిరి, సిద్ధయ్య, మహిళా యూత్ కోఆర్డినేటర్లు సహస్ర, రాజ్‌కుమార్, పద్మ, పాల్గొన్నారు.

గొర్రెలతో ఉపాధి పొందాలి

పాపన్నపేట(మెదక్): గొర్రెలతో ఉపాధి పొందాలని మండల ప్రత్యేక అధికారి ఏపీడీ భీమయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గొర్రెల పంపిణీపై అవగాహన కల్పించారు. సమావేశంలో జిల్లా పశువైద్యాధికారి విజయ్‌శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ జగదీశ్వర్‌చారీ, పశువైద్యాధికారి నాగార్జున, ఎంపీఓ లక్ష్మీకాంతారెడ్డి, ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, గొర్ల కాపరులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి వద్ద గల రైతువేదికలో సర్పంచ్‌లు, కార్యదర్శులు, లబ్ధిదారులకు పశుసంవర్ధకశాఖ ఏడీ జనార్దన్‌రావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. జెడ్పీటీసీ కవిత, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల పశువైద్యాధికారి రాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామాగౌడ్, తునికి సర్పంచ్ సాయిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల నిరసనలు

మనోహరాబాద్(తూప్రాన్): న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం నేరవేర్చాలని సోమవారం ఐకేపీ వీఓఏలు మోకాలపై నిరసనలు తెలిపారు. వీరి వెంట పంచాయతీ కార్మికులు భాస్కర్, రాములు, అంజయ్య, స్వామి, రమేశ్, బాలమణి, ఎల్లమ్మ, వీఓఏలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



పాపన్నపేట(మెదక్): గాంధారిపల్లిలో ..



చిన్నశంకరంపేట(మెదక్): శాలిపేటలో..



రామాయంపేట(మెదక్): జప్తిశివునూర్‌లో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని జప్తిశివునూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మడూర్ సొసైటీ కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ షరీఫ్, రామాయంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వసంత సుగుణ, సొసైటీ వైస్ చైర్మన్ యాదగిరి, తహసీల్దార్ సత్యనారాయణ, డైరెక్టర్లు చంద్రం, శ్రీశైలం, భాగయ్య, సిద్ధిరాంలు, వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య, రైతులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మండలలోని గాంధారిపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ పోలీస్ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మడూర్ సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మండలంలోని ఖాజాపూర్, శాలిపేట గ్రామాల్లో మడూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మడూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాదగిరి, కార్యదర్శి కృష్ణ, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు, సర్పంచ్‌లు నాగలక్ష్మి, పోచయ్య, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, చిన్నశంకరంపేట, జంగరాయి పీఏసీఎస్ చైర్మన్‌లు ఉన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని వెంకటాపూర్ కె గ్రామంలో ఐకేపీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ సిద్ధరాములు, సర్పంచ్ అనిల్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శేఖర్, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధరాములు, ఏపీఎం వెంకటస్వామి, ఐకేపీ అధ్యక్షురాలు జ్యోతి, సీసీ లక్ష్మి, అనిత, బీఆర్ఎస్ నాయకులు దయాకర్, మహిపాల్, రాజేందర్, ఎమ్మార్పీఎస్ స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోస్టుకార్డులు రాసిన జూనియర్ కార్యదర్శులు

టేక్మాల్(మెదక్): తన న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని కోరుతూ సోమవారం టేక్మాల్ ఎంపీపీ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులను రాసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రం సంఘం పిలుపు మేరకు రెగ్యులైజేషన్ కోసం పోస్టులు పంపినట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు రవితేజ, కార్యదర్శులు జగదీశ్, రాకేష్, నరేష్, ప్రవీణ్, ఇసాక్, సందీప్, నాగరాజు, గోపి, రాజ్ కుమార్, అజ్మీర్, అనిత, కీర్తి పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులను రిజిష్టర్ పోస్టులు చేశారు. పంచాయతీ కార్యదర్శులున్నారు.

రామాయంపేటలో కొనసాగుతున్న దీక్షలు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం రామాయంపేటలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ దీక్షలు సోమవారం నాటికి 29వ రోజుకు చేరుకున్నాయి. దీంతో కార్మిక హమాలీ సంఘం సభ్యులు ర్యాలీగా వచ్చి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం దీక్షలో కూర్చున్నారు. రెవెన్యూ డివిజన్ ప్రకటించే వరకు విశ్రమించమని వారు స్పష్టం చేశారు. ఈ దీక్షలకు అన్ని పార్టీల కార్యకర్తలతో పాటు యువజన సంఘాలు, కుల సంఘాలు, వ్యాపార సంఘాల ప్రతినిధులు మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే డివిజన్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం ఆయన రామాయంపేటలో దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ మండల యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీకాంత్‌సాగర్‌కు ఆయన నియమకపత్రం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు, అఖిలపక్షం నేతలు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛతకు సమిష్టి కృషి



మాట్లాడుతున్న మహ్మద్ ఖాసీం

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామాల్లో స్వచ్ఛత సాధించడానికి అధికారులు, పాలకులు, ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, మండల ప్రత్యేకాధికారి మహ్మద్‌ఖాసీం అన్నారు. సోమవారం చిలప్‌చెడ్ రైతు వేదిక భవనంలో స్వచ్ఛమిషన్ భారత్ (గ్రామీణ)-2 సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సీపీఓ మహ్మద్ ఖాసీం, ఎంపీపీ వినోదరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఓ ఖాసీం మాట్లాడుతూ.. చేసే ప్రతి పనిలో పోటీ తత్వం ఉండాలని, సమిష్టి కృషితోనే విజయం సాధిస్తామన్నారు. అనంతరం ఆయన సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ప్రొజెక్టర్‌తో పలు దృశ్యాలను చూపిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎపీఓ మహిపాల్‌రెడ్డి, ఎంపీపీ వినోదరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ, ఏపీఓ శ్యాంకుమార్, పీఆర్ఏఈ మధుబాబు, ఆర్‌డబ్ల్యూ ఏఈ ఆస్వేష్‌రెడ్డి, ఈసీ భగవంత్‌రెడ్డి, నర్సాపూర్ ఈసీ ముజీద్ ఖురేషీ, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం పరిశీలన

చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రతీరోజూ 150 కంటి పరీక్షలైనా నిర్వహించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ గణాంక అధికారి పద్మజ, ఎంపీడీఓ శశిప్రభ, ఉన్నత పాఠశాల హెచ్ఎం విఠల్, మండల గణాంక అధికారి వెంకటేశ్, వైద్యారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షీర్‌కుర్మ పంపిణీ

నర్సాపూర్: పట్టణంలోని బస్టాండ్ మసీదు వద్ద సోమవారం ఏర్పాటు చేసిన ఈద్‌మిలాప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొని షీర్ కుర్మ పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ బబియానాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్ పాల్గొన్నారు.

పట్టణానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు అజ్మత్‌అలీ ఆధ్వర్యంలో షీర్ కుర్మ పంపిణీ కార్యక్రమాన్ని మజీద్ ఆవరణలో ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు సురేష్, రాధాకిషన్‌గౌడ్ పాల్గొన్నారు.

సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

కొల్చారం(నర్సాపూర్): వేసవికాలం సెలవుల్లో విద్యార్థులు అన్ని జాగ్రత్తలతో నడుచుకోవాలని మండల విద్యాధికారి నీలకంఠం, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. కొల్చారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. నోడల్ అధికారి నర్సింలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

శివ్వంపేట(నర్సాపూర్): ప్రతీ ఒక్కరు ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. సర్పంచ్ శ్యామల, ఉప సర్పంచ్ లక్ష్మి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పవన్‌గుప్తా, ఎంపీఓ తిరుపతిరెడ్డి, వైద్య సిబ్బంది ఉన్నారు.

◆ బీరప్ప నాటకానికి ఆర్థికసాయం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మొబైల్ ఫోన్ల వాడకంతో పౌరణిక నాటకాలు, రంగస్థల ప్రదర్శన కళలు కనుమరుగైపోతున్న ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాల్లో నాటకాలు ప్రదర్శించడం గొప్ప విషయమని కాంగ్రెస్ నాయకులు నాన్‌రెడ్డి గారి వెంకట్‌రెడ్డి, కొండారెడ్డి గారి విఠల్‌రెడ్డి అన్నారు. సోమవారం వారు మండలంలోని చిట్కుల్ గ్రామంలో జరగనున్న బీరప్ప నాటకానికి వెంకట్‌రెడ్డి రూ. 20 వేలు, విఠల్‌రెడ్డి రూ. 15 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

◆ జూనియర్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వర్తించి నాలుగేళ్లు పూర్తయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల కార్యదర్శులు అన్నారు. సోమవారం కార్యదర్శులు తమను రెగ్యులర్ చేయాలని సీఎం కేసీఆర్‌కు పోస్ట్ కార్డులతో రిజిస్టర్ పోస్ట్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు రవిశంకర్, తిరుపతి, నాగరాజు, ఆనంద్, భూమేశ్, ప్రశాంతి, జితేందర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

◆ త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం

మనోహరాబాద్(తూప్రాన్): పీఏసీఎస్ ఆధ్వర్యంలో త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దండుపల్లి వద్ద రైతులతో మాట్లాడారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేశ్, నాయకులు తదితరులున్నారు.

◆ బాస్కెట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటలోని స్పోర్ట్స్ పాఠశాలలో సోమవారం సాయంత్రం బాస్కెట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపును ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్సీఓ సంపత్‌కుమార్, ప్రిన్సిపాల్ విజయ, కోచ్‌లు కెవిన్, విఘ్నేష్, విద్యార్థులు న్నారు.

◆ ఘనంగా ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవాలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికిలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎల్లమ్మ ఆలయం ఐదవ వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. గౌడసంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ 'ఉపాధి' పనులు ప్రారంభం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్న అమ్మక్క చెరువులో సోమవారం సర్పంచ్ రాజేందర్ ఉపాధిహామీ పనులను ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ముత్యాలు, వార్డు సభ్యులు, కూలీలు పాల్గొన్నారు.

◆ ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని గౌతోజీగూడలో ఏఐజీ ఆస్పత్రి గచ్చిబౌలి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎస్ఐ సందీప్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ రేణుకుమార్, కార్యదర్శి నందిని, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

◆ సమస్యలు పరిష్కరించాలి

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్‌కు పోస్ట్‌కార్డుల్లో సమస్యలను రాసి రిజిస్టర్ పోస్ట్ చేశారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీన్‌రెడ్డి, ఆయా గ్రామాల జేపీఎస్‌లు పాల్గొన్నారు.

◆ మిషన్-50 ప్రోగ్రాం విజయవంతం చేద్దాం

తూప్రాన్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలో జిల్లాలోని ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జ్ మాసాయిపేట యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిషన్- 50 - గో టూ విలేజ్ అనే కార్యక్రమం ప్రతీ గ్రామంలో విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు చెట్లపల్లి యాదగిరి, జిల్లా, మండలాల నాయకులు ఉన్నారు.

◆ తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

కౌడిపల్లి(నర్సాపూర్): తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజీపేట రాజేందర్ తెలిపారు. పార్లమెంట్ ప్రవాస్ యోజనలో భాగంగా సోమవారం మండలంలోని వెల్మకన్నలో మరోసారి బీజేపీ సర్కార్, తెలంగాణలో ఈసారి బీజేపీ ప్రభుత్వం పేరిట వాల్‌రైటింగ్ చేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, మండలలాధ్యక్షుడు రాకేష్, రాజు, రాజు, మల్లేశం వెంకటేశం తదితరులున్నారు.

◆ అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

నిజాంపేట(మెదక్): ముస్లిం మైనార్టీల రిజర్వేషన్లపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం మండల కేంద్రంలో పలు గ్రామాల ముస్లిం మైనార్టీలు కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల కో ఆప్షన్ గౌస్, అబ్దుల్ పాషా, ఫిరోజ్, ఎషబ్బీర్, ముస్తఫా, ఆలీ హుస్సేన్, హైమద్, ఆయుబ్, పాల్గొన్నారు.

◆ వీల్‌చైర్ పంపిణీ

మెదక్ కలెక్టరేట్: మండల కేంద్రానికి చెందిన తిరునారి విజయకు సోమవారం కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి బ్రహ్మాజీ వీల్‌చైర్ అందజేశారు.

◆ విద్యార్థులకు బహుమతుల అందజేత

తూప్రాన్: మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సోమవారం హెచ్ఎం లక్ష్మణ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో బహుమతులు అందజేశారు. సర్పంచ్ పోచయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ చలివేంద్రం ప్రారంభం

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ పురపాలక సంఘం బయట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చైర్మన్ చంద్రపాల్ సోమవారం రాత్రి ప్రారంభించారు. కౌన్సిలర్లు భీమరి కిశోర్, మాజీ వైస్‌చైర్మన్ రాగి అశోక్, కమిషనర్ జానకిరాం సాగర్ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరం లాంటిదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటకు చెందిన ఎస్.నర్సింలుకు రూ.16 వేలు, ప్రమీలకు రూ.24 వేలు, కందుకూరి రాజగోపాల్‌కు రూ.18 వేలు, బద్దారంకు చెందిన గాజు వెంకటేశంకు రూ.28 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి కోట్లాది రూపాయలను కేటాయిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, సీనియర్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, కందుకూరి రవీందర్, ఎంపీటీసీలు దత్తు, వీణసుభాష్‌గౌడ్, బద్దారం గ్రామ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ ఉన్నారు.

పీఏసీఎస్ భవన నిర్మాణానికి విరాళం



చైర్మన్‌కు గిఫ్ట్ డీల్ పత్రాలు అందిస్తున్న శివకుమార్‌గౌడ్

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో పీఏసీఎస్ భవన నిర్మాణానికి రూ.కోటి రూపాయల విలువ చేసే భూమిని విరాళం ఇచ్చారు. దివంగత పెద్దగౌని లింగయ్యగౌడ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్, సూర్యకుమార్‌గౌడ్ సోమవారం వారి స్థలానికి సంబంధించి గిఫ్ట్ డీల్ పత్రాలు పీఏసీఎస్ చైర్మన్ చింతాల వెంకట్‌రామిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం తూప్రాన్ - నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కన విలువైన పట్టా భూమిని ప్రజా అవసరాల కోసం పీఏసీఎస్ భవన నిర్మాణానికి ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీఈఓ మధు, చిన్న తదితరులు ఉన్నారు.

నిధుల మంజూరుపై హర్షం



మాట్లాడుతున్న దొంతి ప్రజాప్రతినిధులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని దొంతి గ్రామానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రత్యేక కృషితో నిధులు మంజూరు కావడంతో సర్పంచ్ ఫణిశశాంక్ శర్మ, ఎంపీటీసీ లక్ష్మీకుమార్ సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం ఈ సందర్భంగా శివ్వంపేటలో వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రధాన రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల గ్రామస్తుల సహకారంతో పలు కట్టడాలు తొలగించామన్నారు. రోడ్డు విస్తరణ కోసం నిధులు మంజూరు కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించి ప్రత్యేక కృషి చేసి రూ.5 కోట్లు మంజూరు చేయించారన్నారు. ఈ నిధుల ద్వారా తూప్రాన్ - నర్సాపూర్ ప్రధాన రోడ్డు నుంచి ఎస్సీ కాలనీ వరకు రెండు కిలోమీటర్లు రోడ్డు విస్తరణ జరగనుందని చెప్పారు. డబుల్ రోడ్డుగా దొంతి గ్రామ ప్రధాన రహదారి రూపురేఖలు మారిపోనున్నాయని అన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యనారాయణ, వార్డు సభ్యులు భిక్షపతి, ముత్యాలు, సత్యనారాయణ, స్వామి, విఠల్, బాబు, బీఆర్ఎస్ నాయకులు, ఉన్నారు.

ఆలయ భూములను కాపాడాలి



హనుమాన్ ఆలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న గొల్లపల్లి గ్రామస్తులు

నర్సాపూర్ రూరల్: హనుమాన్ ఆలయం భూమితో పాటు పొలాలకు వెళ్లే దారిని కాపాడాలంటూ మండలంలోని గొల్లపల్లి గ్రామస్తులు ఆ గ్రామ హనుమాన్ వద్ద సర్పంచ్ కృష్ణ, ఉపసర్పంచ్ గణేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. పురాతన కాలం నాటి హనుమాన్ ఆలయ స్థలంతో పాటు పొలాలకు వెళ్లే రోడ్డును సూర్య ప్రకాష్ అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించి బౌండరీ ఏర్పాటు చేశారని గ్రామస్తులు ఆరోపించారు. హనుమాన్ ఆలయం వద్ద ప్రతీరోజు పూజలతో పాటు బతుకమ్మ పండగ కూడా అక్కడే నిర్వహిస్తామన్నారు. ఆలయ భూమితో పాటు పొలాలకు వెళ్లే రోడ్డును అక్రమంగా ఆక్రమించిన సూర్య ప్రకాష్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

వినియోగదారులు సహకరించాలి

నర్సాపూర్: విద్యుత్ వినియోగదారులు తమ సంస్థతో సహకరించాలని మండల విద్యుత్ ఏఈ రాజ్‌కుమార్ కోరారు. ఈనెల 25 నుంచి విద్యుత్ సంస్థలోని వివిధ సబ్‌స్టేషన్‌ల్లో ఆపరేటర్లుగా, ఇతర విభాగంలో పని చేస్తున్న హెచ్ - 82 ఆర్టిజన్స్ యూనియన్ సభ్యులు సమ్మె చేస్తామని తమ సంస్థ ఉన్నతాధికారులకు సమ్మె నోటీసు ఇచ్చారని ఆయన చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల దగ్గర ఎవరైనా కరెంట్ సరఫరా నిలిపి వేసేందుకు ప్రయత్నించినట్లు వినియోగదారులు గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, అలాంటి వ్యక్తుల ఫొటోలు, వీడియోలు తీసి తమకు పంపాలని కోరారు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్, LXIII ఆఫ్ 1951 క్రింద స్థాపించబడినది)

హైదరాబాద్ బ్రాంచ్

ISO

SFCs చట్టం 1951లోని సెక్షన్ 29 క్రింద అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

దిగువ తెలిపిన పారిశ్రామిక సంస్థలు డీఫాల్ట్‌కు పాల్పడిన ఫలితంగా తనఖా పెట్టిన/తాకట్టు పెట్టిన ఆస్తులపైన SFCs చట్టం 1951లోని సెక్షన్ 29 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ (APSFC) రికవరీ చర్యను చేపట్టింది. APSFC టెండర్ కమ్ బిడ్ ప్రతిపాదికపైన బహిరంగ వేలం ద్వారా "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నవో అవే ప్రాతిపదికన" దిగువ తెలిపిన ఆస్తులను కొనుగోలు చేయుటకు ప్రజల నుండి టెండర్లు కోరుతోంది. (రూ లక్షలలో)

క్ర. సం	పారిశ్రామిక సంస్థ పేరు మరియు లోకేషన్ మరియు చిరునామా	కార్య కలాపకంగా	అమ్మకం కోసం ఆఫర్ చేయబడుతున్న ఆస్తులు	రిజర్వు ధర	బయానా
1	రుణగ్రహీత M/s కొరారి ఏజెన్సీస్ యజమానురాలు శ్రీమతి రూపాపీయూష్, షెడ్ నం.3, సర్వే నం.76, కాటేదాన్ గ్రామం, GHMC రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా. 500030 (లోన్ A/c No.57457901)	వైర్‌మేష్ తయారీ	వైర్‌మేష్ తయారీకి సంబంధించిన మెషినరీ స్క్రాప్	27.22	3.02
2	రుణగ్రహీత శ్రేయావేద ఫుడ్ ఇండస్ట్రీస్ యజమానురాలు శ్రీమతి ఎన్.దుర్గాదేవి, సర్వే నం.247 & 249, కొండాపూర్ రోడ్, తూప్రాన్ (మం) ముప్పిరెడ్డిపల్లి (గ్రా), మెదక్ జిల్లా. (లోన్ A/c No.57959001)	పికిల్స్, స్పైసెస్ పౌడర్ మరియు మసాలా పౌడర్ తయారీ చేయుట మరియు మార్కెటింగ్	పికిల్స్, స్పైసెస్ & మసాలా పౌడర్ తయారీకి సంబంధించిన మెషినరీ స్క్రాప్	1.77	0.20

నియమ నిబంధనలు :

i) టెండరు ఫారం నిమిత్తం నగదు/డిడి ద్వారా రూపాయలు 500/- చెల్లింపు పైన దిగువ సంతకం దారు నుండి/ఏదైనా బ్రాంచ్ ఆఫీసు నుండి పొందవచ్చును.
ii) సీల్డ్ టెండర్లను పూర్తి చేసి HOD (MRD)/సంబంధిత బ్రాంచ్ మేనేజర్‌కు దాఖలు చేయవలెను.
iii) అవసరమైన బయానా మొత్తాన్ని హైద్రాబాద్ బ్రాంచ్ వద్ద చెల్లించబడేలా "APSFC" పేరున తీసిన డి.డి./పే ఆర్డర్ ద్వారా చెల్లించాలి.
iv) ఈ అమ్మకం నోటీసు ప్రచురణ తేది నుండి 90 రోజుల కోసం చెల్లుబాటులో ఉంటుంది.
v) టెండర్లు 03.05.2023న లేదా ఆ తర్వాత తెరవబడి, ప్రాసెస్ చేయబడును మరియు ప్రచురణ తేది నుండి 90 రోజుల వరకు కొనసాగుతుంది.
vi) టెండరు దారులు ప్రతి బుధవారం లేదా ఏదేని ఇతర అంగీకార యోగ్యమైన రోజున బిడ్డింగ్/సంప్రదింపుల కోసం పిలువబడతారు.
vii) ఒకరి కంటె ఎక్కువ టెండరు దారులు హాజరైనప్పుడు బిడ్డింగ్ నిర్వహించబడును తదుపరి సంప్రదింపులు కొనసాగుతాయి. సహేతుకమైన ఆఫరు (కమిటీ విచారణ కొరకు) 7 రోజుల పాటు మెరుగైన ఆఫర్లు కోరేందుకు నోటీసు బోర్డులో ఉంచబడును.
viii) ఈ 7 రోజుల కాలంలో కొత్త టెండరు దారులు అవశ్యక బయానా మరియు పేర్కొన్న ఆఫర్‌లో 15% అదనపు డిపాజిట్‌తో టెండర్లు దాఖలు చేయవచ్చును. మెరుగైన ఆఫర్లు అందిన మీదట, ప్రస్తుతం గల మరియు కొత్త టెండరుదార్ల మధ్య తదుపరి బిడ్డింగ్/సంప్రదింపులు జరుపబడును. మరియు కార్పొరేషన్ మార్గదర్శకాల ప్రకారం తదుపరి ఆఫర్లు అనుమతించబడుతాయి.
ix) రిజర్వుధర కంటే తక్కువకు కోట్ చేసిన బిడ్లు ఖచ్చితంగా తిరస్కరించబడును మరియు బయానా వాపసు చేయబడును.
x) టెండరు ఫారానికి జతచేసిన నియమ నిబంధనలన్నింటికి బద్ధులై ఉండవలెను మరియు వాటిని పాటించాలి.
xi) కార్పొరేషన్ వారు ఎటువంటి కారణం తెలియజేయకుండా తన ఏకైక విచక్షణ మేరకు టెండర్లు/బిడ్లను అంగీకరించుటకు/తిరస్కరించుటకు లేదా నియమ నిబంధనలను మార్పు చేసేందుకు మరియు దానిని రద్దు చేసేందుకు హక్కు కలిగి ఉన్నారు.
xii) అమ్మకానికి ఉంచిన ఆస్తులను తనిఖీ చేసుకోగోరు బిడ్డర్లు సంబంధిత బ్రాంచ్ మేనేజర్‌ను నేరుగా సంప్రదించవచ్చును.
xiii) ఆస్తులు ఏవైనా తాకట్టు రుణభారాలు ఉంటే వాటితో సహా "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికన నిర్వహించబడును. (కార్పొరేషన్ పరిజ్ఞానం మేరకు ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు)
xiv) టెండరు దారు సీల్డ్ టెండరును దాఖలు చేస్తే, అతను టెండరుకు జతచేసిన సాధారణ నియమనిబంధనలకు సంబంధించి పూర్తిగా అవగాహన కల్గి వున్నారని/తెలుసుకున్నారని మరియు వాటికి బద్ధులై ఉన్నారని భావించబడును. అయితే, ఏదేని తదుపరి స్పష్టీకరణలను టెండరు దాఖలు చేసేముందు కార్పొరేషన్ యొక్క సంబంధిత అధికారుల నుండి పొందవచ్చును.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 21.04.2023

సీనియర్ బ్రాంచ్ మేనేజర్

గ్రౌండ్ ఫ్లోర్, 5-9-194, చిరాగ్ అలీ లైన్, పి.బి.నంబర్ 165, హైదరాబాద్-500 001,
ల్యాండ్ లైన్ : (040) - 23204106, సెల్ : 9866512504,
ఇ మెయిల్ : hyd-general@tgsfc.in and https://esfc.telangana.gov.in